## క్లుప్తంగా

### నేటి నుంచి యోగా శిక్షణ తరగతులు

హన్మకొండ: హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో ఈనెల 29నుంచి ఉచిత యోగా శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ప్రముఖ యోగా గురువు పోశాల శ్రీనివాస్ తెలిపారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం 6గంటల నుంచి 7గంటల వరకు శిక్షణ తరగతులు జరుగుతాయని వివరించారు. ఆసక్తి గల వారు 93947 66001 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

### నటి జమునకు శ్రద్ధాంజలి



హన్మకొండ కల్చరల్: హనుమకొండ విజయ పాల్‌కాలనీలోని ఏకశిల కరోకే క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో నటి జమునకు శనివారం సాయంత్రం శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో భాగంగా కమిటీ సభ్యులు జమున చిత్రపటానికి పూలమాలవేసి మౌనం పాటించారు. అనంతరం గాయనీ, గాయకులు.. జమున నటించిన సినిమాల్లోని పాటలు పాడారు. కార్యక్రమంలో క్లబ్ కార్యవర్గ సభ్యులు కూజ విజయ్‌కుమార్, ప్రగళ్లపాటి రాజ్‌కుమార్, శ్రీగిరిరాజు రేవతి, నిమ్మల శ్రీనివాస్, సాగంటి మంజుల, సుధారాణి, జట్టి లత, సీరజ, రేణుక, శివ, సుధాకర్ పాల్గొన్నారు.

### విద్యారంగానికి నిధులు కేటాయించాలి

ఖిలా వరంగల్: కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లలో విద్యారంగానికి భారీగా నిధులు కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ల్యాదల్ల శరత్ డిమాండ్ చేశారు. వరంగల్ శివనగర్‌లోని సీపీఐ తమ్మెర భవనంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బడ్జెట్‌లో విద్యారంగానికి ప్రభుత్వాలు ప్రాధాన్యం ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం 10శాతం, రాష్ట్రం 30 శాతం నిధులు కేటాయించి విద్యారంగాన్ని బలోపేతం చేయాలని సూచించారు. సమావేశంలో నాయకులు శ్రీరామ్ ప్రశాంత్, రాము, కిషోర్, శివకుమార్, సోను, శ్రవణ్, రాకేష్ పాల్గొన్నారు.

### హౌసింగ్ సొసైటీలకు స్థలాలు కేటాయించాలి

ఎంజీఎం: కాకతీయ, ఏకశిల జర్నలిస్టుల హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీలకు ప్రభుత్వం కేటాయించిన భూమిని ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని సొసైటీల ప్రతినిధులు కోరారు. ఈమేరకు వరంగల్‌లోని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి సందర్శనకు శనివారం వచ్చిన మంత్రి హరీశ్‌రావుకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ సొసైటీలకు చెందిన ముగ్గురు ప్రతినిధులు హైదరాబాద్‌కు వచ్చి ఈ విషయంపై చర్చించాలని సూచించారు. కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు అనిల్‌కుమార్, బీఆర్.లెనిన్, రాజేంద్రప్రసాద్, సోమనర్సయ్య, వి.రమేష్ పాల్గొన్నారు.

### పైపులైన్ పనులకు శంకుస్థాపన

కాజీపేట రూరల్: కాజీపేట 47వ డివిజన్ పరిధిలోని డీజిల్‌కాలనీ చౌరస్తా నుంచి మెయిన్ రోడ్డు వరకు రూ.4 లక్షల జనరల్ ఫండ్ నిధులతో తాగునీటి నూతన పైపులైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ సంకు నర్సింగరావు శనివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ పాక వెంకటేశ్వర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్ బండారి కోటి, బీఆర్ఎస్ నాయకులు మర్యాల కృష్ణ, జుబేర్, దువ్వ నరేష్, మైలారం శంకర్, యాకూబ్ పాల్గొన్నారు.

### అదానీతో ఒప్పందాలపై సమగ్ర విచారణ జరిపించాలి



న్యూశాయంపేట: బడా పెట్టుబడిదారి అదానీతో ఒప్పందాలపై సమగ్ర విచారణ జరిపించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి.శ్రీనివాస్‌రావు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల, బడా వ్యాపార అనుకూల విధానాల ఫలితంగా అదానీ, ఇతర పెట్టుబడిదారులు.. జాతీయ, సహజ ఆస్తులను కొల్లగొడుతున్నారని వాపోయారు. హనుమకొండలో శనివారం ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో శ్రీనివాస్‌రావు మాట్లాడారు. అదానీ గ్రూపు అవకతవకల వల్ల సగటు భారతీయ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థలు, ప్రభుత్వరంగ సంస్థలు భారీ నష్టాలు చవి చూస్తున్నాయని వివరించారు. కర్రె భిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్ పాల్గొన్నారు.

### హక్కులు సాధించుకోవాలి

వరంగల్ రూరల్: వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో పనిచేస్తున్న గుమస్తాలు ఐక్యతతో వారి హక్కులు సాధించుకోవాలని వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి సూచించారు. ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో గుమస్తా కార్మికుల సంఘం అధ్యక్షుడు ఇనుముల మల్లేశం అధ్యక్షతన శనివారం మహాసభ నిర్వహించారు.

హన్మకొండ కల్చరల్: సూర్య నమస్కారాలు చేస్తున్న విద్యార్థులు



కాశిబుగ్గ రంగనాథస్వామి ఆలయంలో వేంకటేశ్వరస్వామి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



వరంగల్ చౌరస్తా: గరుడ వాహనంపై ఊరేగుతున్న వేంకటేశ్వర స్వామి



# వైభవంగా రథసప్తమి వేడుకలు

హన్మకొండ కల్చరల్: తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో రథసప్తమి వేడుకలు వైభవంగా జరిగాయి. రథసప్తమిని పురస్కరించుకుని ఎర్రగట్టుగుట్ట ఆదిత్య కాన్సెప్ట్ స్కూల్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ రాజిరెడ్డి, జిల్లా ధర్మప్రచార మండలి సభ్యులు గంటా దేవేందర్‌రెడ్డి, డీపీపీ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ రామిరెడ్డి కృష్ణమూర్తి పాల్గొని శ్రీదేవి భూదేవిసమేత వేంకటేశ్వరస్వామి చిత్రపటానికి దీపారాధన, అర్చన నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో హరిత యోగా శిబిరం నిర్వాహకుడు పోశాల శ్రీనివాస్.. సూర్య నమస్కారాలు, ఆదిత్య హృదయ పారాయణం చేయించారు. అనంతరం విద్యార్థులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

**కాశిబుగ్గలో..**

కాశిబుగ్గ: కాశిబుగ్గలోని రంగనాథస్వామి ఆలయంలో వేంకటేశ్వరస్వామి మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. రథసప్తమి పురస్కరించుకుని మూడవ రోజు శనివారం ఆలయంలో సాయంత్రం వేద పండితులు శాస్త్రోక్తంగా మంత్రాలు పఠిస్తూ పద్మావతి అలివేలు మంగతాయరులతో వేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చి కల్యాణాన్ని తిలకించారు. ప్రధాన అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు, రామాచార్యులు, ఆలయ కమిటీ అధ్యక్షుడు వంగరి రవి, సభ్యులు చిలుపూరి సురేష్, సుల్తాన, సమ్మక్క, ప్రభాకర్, భాస్కర్, విక్కి, ప్రకాష్‌రెడ్డి, ధర్మారెడ్డి, రోజా, కవిత, సృజన, భక్తులు పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో సూర్యభగవానుడు

**శ్వేతార్కలో..**

కాజీపేట: కాజీపేట శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో రథసప్తమి వేడుకలను శనివారం నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తుల రాక ప్రారంభం కావడంతో దేవాలయ పరిసర ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి. భక్తులు తెచ్చిన నదీజలాలు, సముద్ర జలాలతో ఆలయంలోని సూర్యభగవానుడి మూల విరాట్‌కు పండితులు అభిషేకాలు జరిపించారు. దేవాలయ వ్యవస్థాపకుడు అయినవోలు అనంతమల్లయ్య శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో సహస్ర నామార్చన, మూల మంత్రహోమం నిర్వహించారు. స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు అన్నపూర్ణ కేంద్రంలో ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకులు అన్నదానం చేశారు. మహిళా భక్తులు సూర్యభగవానుడి రథాన్ని ముగ్గుగా వేసి ఆలయ పరిసరాలను అందంగా తీర్చిదిద్దారు.

**బట్టలబజార్‌లో..**

వరంగల్ చౌరస్తా: వరంగల్ బట్టలబజారులోని వేంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారి తిరుకల్యాణ మహోత్సవం శోభాయమానంగా జరిగింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథసప్తమిని పురస్కరించుకొని శనివారం ఉదయం నిత్యారాధన, ద్వార తోరణం, నిత్య హోవనం, నిత్య పూర్ణాహుతి, బలిహరణ కార్యక్రమాలను నిర్వహించారు. గరుడ వాహనంపై భక్తులకు స్వామివారు దర్శనమిచ్చారు. ఎదురుకోళ్ల కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. స్వామి వారి గొప్పతనాన్ని చిన్నజీయర్ స్వామి శిష్య బృందంలోని సభ్యుడు రాఘవాచార్యులు వివరించారు. పూజా కార్యక్రమాల్లో 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన, ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎలపాటి రత్నాకర్‌రెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గోవిందరాజులు, గుమ్మడవెల్లి సత్యనారాయణ, ఆలయ సేవా సమితి సభ్యులు, రవ్వ కృష్ణమూర్తి, తోనుపునూరి అశోక్, ఈశ్వర్, కొందూరు జ్ఞానేశ్వర్, జూలూరు పున్నారావు, వందనం శశిధర్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# లైంగికదాడి నిందితులను కఠినంగా శిక్షించాలి

ఖిలా వరంగల్: దూపకుంట రోడ్డులోని నిర్జీవ ప్రదేశంలో బాలికపై సామూహిక అత్యాచారం చేసిన ముగ్గురు కామాంధులను కఠినంగా శిక్షించాలని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల డిమాండ్‌చేశారు. ఈమేరకు ఖిలా వరంగల్ పడమర కోట జంక్షన్‌లో ఐద్వా జిల్లా కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు, బాలికల రక్షణకు అనేక చట్టాలు వచ్చినా అవి పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని విమర్శించారు. రాజకీయ జోక్యంతో నిర్భయ చట్టం నీరుగారిపోతోందని ఆరోపించారు. ప్రేమపేరుతో బాలికను మోసం చేసి అత్యాచారానికి ఒడిగట్టిన దోషులను చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని సూచించారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా సభ్యులు ఠాకూర్ భవాని, సామ్రాజ్యం, రాధిక, భాగ్యలక్ష్మి, యాకలక్ష్మి, కమలమ్మ, శాంతమ్మ, వాణి, శారద, సులోచన సుకన్య, అనిత, లక్ష్మీకాంతం పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న ఐద్వా రాష్ట్ర నాయకులు

# బలమైన సైనిక శక్తిగా భారత్



కరియప్పకు నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్

హన్మకొండ: ఆనాడు ఫీల్డ్ మార్షల్ కరియప్ప వేసిన పునాదులే నేడు భారత బలమైన సైనిక శక్తిగా తయారయ్యాయని పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ బత్తిని చంద్రమౌళి అన్నారు. హనుమకొండ వడ్డేపల్లిలోని పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో ఫీల్డ్ మార్షల్ కరియప్ప 124వ జయంతిని శనివారం జరుపుకున్నారు. ముందుగా కరియప్ప చిత్రపటానికి ప్రిన్సిపాల్ చంద్రమౌళి, అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ కరియప్ప సేవలు, ధైర్య సాహసాలను ఎన్‌సీసీ క్యాడెట్లు, విద్యార్థులు, అధ్యాపకులకు వివరించారు. కరియప్ప చరిత్రను నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీలో జాతీయ స్థాయిలో ఉత్తమ అధికారిగా ఎంపికై అవార్డు స్వీకరించిన కెప్టెన్ డాక్టర్ ఎం.సదానందం సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.సుహాసిని, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ డి.రామకృష్ణారెడ్డి, అధ్యాపకులు కల్పన, వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగావకాశాలకు ఆంగ్లం దోహదం

విద్యారణ్యపురి: ఆంగ్లభాషలో నైపుణ్యం సాధిస్తే వర్తమాన సమాజంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, ఈక్రమంలో విద్యార్థులు ఆంగ్లభాషలో నైపుణ్యం పెంపొందించుకోవాలని ఇంటర్ ఆంగ్ల పుస్తకాల విషయ నిపుణుల కమిటీకి సారథ్యం వహించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు సూచించారు. హనుమకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం నూతన ఆంగ్ల పుస్తకాలపై శనివారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం ఇంటర్ ప్రథమ, మధ్యాహ్నం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు రెండుగంటల చొప్పున సదస్సులో వారికి అవగాహన కల్పించారు. ఆంగ్ల పుస్తకంలో పద్యభాగం, గద్యభాగం, వ్యాకరణ అంశాలను సరళమైన పద్ధతిలో నాగేశ్వర్‌రావు వివరించారు. హనుమకొండ, వరంగల్ ఇంటర్మీడియట్ విద్యాధికారులు గోపాల్, మాధవరావు, కళాశాల ప్రిన్సిపాల్ ధర్మేంద్ర, ప్రభుత్వ జూనియర్ కళాశాలల లెక్చరర్ల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా జాయింట్ సెక్రటరీ ఎండీ.అబ్దుల్‌ఘని, ఆంగ్ల పుస్తకాల కమిటీ సభ్యులు పరాంకుశం, ఆంగ్ల సీనియర్ అధ్యాపకులు బాబురావు, కిరణ్మయి, అరుణ్, ప్రభాత్, తదితరులు పాల్గొన్నారు.



సరస్వతి చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాగేశ్వర్‌రావు, తదితరులు

# అనుమతి లేని నిర్మాణాల కూల్చివేత

వరంగల్ అర్బన్: బల్దియా పరిధిలోని 18వ డివిజన్ లేబర్ కాలనీలో అక్రమంగా నిర్మించిన ప్రహరీని వరంగల్ జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం సభ్యులు, బల్దియా డీఆర్ఎఫ్ సిబ్బంది శనివారం కూల్చివేశారు. 3వ డివిజన్ ఆరెపల్లిలో రోడ్డును ఆక్రమించి చేపట్టిన పిల్లర్లను తొలగించారు. ఈ సందర్భంగా బల్దియా సిటీ ప్లానర్ వెంకన్న మాట్లాడుతూ అనధికారికంగా స్థలాలను ఆక్రమించుకుని నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుని, కేసు నమోదు చేసి నిర్మాణాలను తొలగించనున్నట్లు హెచ్చరించారు. టీఎస్‌బీపాస్ ద్వారా అనుమతి పొందిన తర్వాత మంజూరు చేసిన ప్లాన్ (నక్షా) ప్రకారం భవనాలు నిర్మించుకోవాలని సూచించారు.



ప్రహరీని కూల్చివేస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది

## అర్హులైన దివ్యాంగులనే గుర్తించాలి

విద్యారణ్యపురి: పదోన్నతులు, బదిలీల్లో అర్హులైన ఉపాధ్యాయ దివ్యాంగులనే గుర్తించాలని దివ్యాంగుల సామాజిక వేదిక వ్యవస్థాపకుడు బిల్ల మహేందర్ కోరారు. ఈమేరకు జిల్లా విద్యాశాఖాధికారి ఎండీ.అబ్దుల్‌హై ని శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాకు సంబంధించిన స్కూల్ అసిస్టెంట్ పదోన్నతి పొందే కేటగిరీలో సబ్జెక్టుల వారీగా పీహెచ్‌సీ లిస్టు ప్రత్యేకంగా లేదని పేర్కొన్నారు. అలాగే, వరంగల్ ఎంజీఎంలో ప్రారంభమైన స్పెషల్ మెడికల్ బోర్డులో దివ్యాంగ ఉపాధ్యాయులను సరిగా గుర్తించడం లేదన్నారు.

## కరాటే శిక్షణ కేంద్రం ప్రారంభం

హన్మకొండ చౌరస్తా: దమ్మికా కాయ్ షిటోరియె కరాటే అకాడమీ ఆధ్వర్యంలో మచిలీబజార్ ప్రభుత్వ పాఠశాలలో బాలికల కోసం ప్రత్యేకంగా కరాటే శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈమేరకు 10వ డివిజన్ కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరై శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ అమ్మాయిల ఆత్మరక్షణ కోసం కరాటేలో శిక్షణ అందించాలని సూచించారు. రాణిలక్ష్మీబాయి ఆత్మరక్ష సెల్ఫ్ డిఫెన్స్ పేరుతో కార్యక్రమాన్ని చేపట్టినట్లు అకాడమీ చీఫ్ మాస్టర్ బండారి సంతోష్ తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రశీద అక్తర్ తస్లీమ్, రజనీకాంత్, కుమార్‌యాదవ్, సతీష్, వరుణ్, ఉపాధ్యాయులు మంజుల, మనీశ్వరి, స్వాతి, పద్మ, ఉషారాణి, సుధాకర్, యూసఫ్, కరాటే కోచ్ సుప్రియ పాల్గొన్నారు.

# లక్ష్యాన్ని నిర్దేశించుకుని విద్యనభ్యసించాలి



విద్యార్థులకు పురస్కారాలు అందజేసిన రావు

కాజీపేట: లక్ష్యాన్ని నిర్దేశించుకుని చక్కగా చదువుకున్నప్పుడే జీవితంలో రాణించగలుగుతారని రిటైర్డ్ కెప్టెన్ గుర్రపు జగదీశ్వర్ రావు (జీజే.రావు) సూచించారు. మూడేళ్లుగా పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన 13 మంది విద్యార్థులకు కాజీపేట 63వ డివిజన్ విద్యానగర్ కాలనీ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో నగదు పురస్కారాలతో పాటు ప్రశంసపత్రాలను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలకు ఏదైనా చేయాలనే సంకల్పంతోనే ప్రతిఏటా క్రమం తప్పకుండా విద్యార్థులకు నగదుతో పాటు పాఠశాలలో కనీస సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈమేరకు జీజే.రావు, పుష్పలత దంపతులను ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సుధాకర్, హాస్టల్ వార్డెన్ రజిత, చిగురిపాటి వెంకటేశ్వర్లు, సుధాకర్‌రావు, వీరప్రకాష్, జ్యోతిలక్ష్మి, సంధ్యాకుమారి, వీరబాబు పాల్గొన్నారు.

# భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలి



చీఫ్‌విప్‌కు వినతిపత్రం ఇస్తున్న ప్రతినిధులు

హన్మకొండ: వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రస్తుత భవనం శిథిలావస్థకు చేరుకుందని, ఈక్రమంలో నూతన పక్కా భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం కోరింది. ఈమేరకు బాలసముద్రంలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌ను పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు శనివారం కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1955లో స్థాపించిన వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల.. వేలాది మంది విద్యార్థులకు సాంకేతిక విద్యను అందిస్తూ.. ఎంతోమంది ఇంజనీర్లను తీర్చిదిద్దిందని గుర్తుచేశారు. 10ఏళ్ల క్రితమే భవన నాణ్యతను నిపుణుల కమిటీ పరిశీలించి ఎక్కువ కాలం నిలవదని నివేదిక ఇచ్చారని పేర్కొన్నారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు రావు, ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి, ప్రతినిధులు నాగరాజారావు, కుమార్, వీరన్న పాల్గొన్నారు.

# భారీ పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

కాశిబుగ్గ: వరంగల్ జిల్లాలో పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు అక్కనపల్లి యాదగిరి డిమాండ్ చేశారు. పార్టీ ఆధ్వర్యంలో లేబర్ కాలనీ, 100ఫీట్ల రోడ్డు నుంచి వెంకట్రామ జంక్షన్ వరకు శనివారం భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ నగరంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వచ్చే బడ్జెట్లో ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని సూచించారు. నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే చిన్న తరహా, మధ్య, భారీతరహా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఏనుమాముల మార్కెట్ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరారు. 30ఏళ్ల క్రితం నగరానికి చెందిన వేలాది మందికి అజంజాహి మిల్లు ఉపాధి కల్పించిందని గుర్తుచేశారు. ఎస్కే పాషా, అనిత, రవి, భద్రయ్య పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

# నవజాత శిశువు సంరక్షణపై అవగాహన కల్పించాలి



మాట్లాడుతున్న సీడీపీఓ మధురిమ

హన్మకొండ: నవజాత శిశువు సంరక్షణపై తల్లులకు అవగాహన కల్పించాలని ఐసీడీఎస్ హనుమకొండ సీడీపీఓ కె.మధురిమ అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. హనుమకొండ నక్కలగుట్టలోని కమ్యూనిటీ హాల్‌లో నవజాత శిశువు సంరక్షణపై అంగన్‌వాడీ టీచర్లకు శనివారం శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీలు గృహ సందర్శనలు చేసి తల్లులకు, కుటుంబ సభ్యులకు నవజాత శిశువుల సంరక్షణపై కౌన్సెలింగ్ ఇవ్వాలని సూచించారు. బలహీన నవజాత శిశువును ఎలా రక్షించుకోవాలో కూలంకషంగా వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు డి.రాజ్యలక్ష్మి, వి.రాజ్యలక్ష్మి, కవిత, వనజ, జ్యోతి, రమాదేవి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్ మినిస్టీరియల్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి దయాకర్‌రావు, అసోసియేషన్ ప్రతినిధులు

హన్మకొండ: పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆవిష్కరించారు. వరంగల్ జిల్లా పర్వతగిరిలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని గుర్తుచేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నంద కుమార్, గౌరవ అధ్యక్షుడు నాగరాజు, ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు ఖాజామొహినొద్దీన్, అనంతరావు, ట్రెజరర్, రాజేశ్వర్‌రావు, జాయింట్ సెక్రటరీ అనిల్ కుమార్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు యుగేందర్, జనగామ జిల్లా అధ్యక్షుడు విక్రమ్, మహబూబ్ జిల్లా అధ్యక్షుడు సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

## సంక్షిప్తంగా

### ఆలయ భూములను కాపాడాలి

మడికొండ: 64వ డివిజన్ మడికొండలోని వేణుగోపాలస్వామి ఆలయ భూములను కాపాడాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేసింది. ఈమేరకు ఆలయ భూములను విశ్వహిందూ పరిషత్ సభ్యులు శనివారం సందర్శించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ వరంగల్ మహానగర అధ్యక్షుడు కేసీరెడ్డి జైపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు వెలగందుల రాజు, సహాయ కార్యదర్శి రమేష్, దేవస్థాన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ముగిసిన జాతీయ సదస్సు

నయీంనగర్: భారత వ్యాపార రంగంలో వస్తున్న మార్పులపై హనుమకొండ కిషన్‌పుర చైతన్య (డీమ్డ్ టు బి విశ్వవిద్యాలయం)లో కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో భారత వ్యాపార రంగంలోని నూతన వైఖరులు – విజయానికి వ్యూహాలు అనే అంశంపై రెండు రోజులు జాతీయ సదస్సు శనివారం ముగిసింది. సదస్సుకు కళాశాల ఉపకులపతి జి.దామోదర్ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా ఎల్ఐసీ డివిజనల్ సీనియర్ మేనేజర్ ఎస్.థామస్, విశ్వభారతి ఎడ్యుకేషన్ సొసైటీ విపి ఇ.విక్రమ్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు.

### సాంకేతిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు

హసన్‌పర్తి: సాంకేతిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు సంభవిస్తున్నాయని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల డీన్ అకడమిక్ ప్రొఫెసర్ రాజగోపాల్ అన్నారు. కళాశాల టెక్నికల్ క్లబ్, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ ఆధ్వర్యంలో 'బ్లాక్ చైన్ టెక్నాలజీ' అనే అంశంపై శనివారం సెమినార్ నిర్వహించారు. కార్యక్రమంలో స్టూడెంట్స్ డీన్ ప్రొఫెసర్ వి.శంకర్, అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ ఎం.నర్సింహరావు, ఫిజికల్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ ప్రభాకరాచారి, డాక్టర్ బి.విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### సాంకేతిక నైపుణ్యంతో ఉజ్వల భవిష్యత్



శ్రీధర్‌ను సన్మానిస్తున్న దేవేందర్‌రెడ్డి, తదితరులు

మామునూరు: ఇంజనీరింగ్ విద్యార్థులు చదువుతోపాటు ఇంగ్లిష్ పరిజ్ఞానం, సాంకేతిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంపొందించుకుంటే ఉజ్వలమైన భవిష్యత్ సొంతమవుతుందని ఇన్ఫోసిస్ కంపెనీ ప్రోగ్రాం మేనేజర్ వీరమల్ల శ్రీధర్, వాగ్దేవి విద్యాసంస్థల అధిపతి చందుపట్ల దేవేందర్‌రెడ్డి అన్నారు. ఖిలా వరంగల్ మండలం బొల్లికుంటలోని మహాలక్ష్మీ గార్డెన్స్‌లో వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల స్నాతకోత్సవం (గ్రాడ్యుయేషన్) డే వేడుకలు శనివారం జరిగాయి. అనంతరం, వివిధ గ్రూపుల్లో ఇంజనీరింగ్ విద్య పూర్తిచేసిన పట్టభద్రులకు గ్రాడ్యుయేషన్ పట్టాలు అందజేశారు.

### అనాథ పిల్లల హాస్టళ్లు ఏమయ్యాయి?

హసన్‌పర్తి: యాదాద్రితో పాటు అన్ని జిల్లాల్లో అనాథ హాస్టళ్లు నిర్మిస్తామని ఇచ్చిన హామీని రాష్ట్ర ప్రభుత్వం నిలబెట్టుకోలేదని ఎమ్మార్పీఎస్ మండల కోఆర్డినేటర్ రాజారపు భిక్షపతి ఆరోపించారు. హసన్‌పర్తి మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెస్పీ, ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం శనివారం జరిగింది. హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారి ఫిబ్రవరి 10న దిగ్బంధం చేయనున్నట్లు వివరించారు.

### లర్నర్స్ ల్యాండ్‌లో లాంగ్వేజెస్ ఫెయిర్

వరంగల్: నగరంలోని ఎల్‌బీనగర్, చార్‌బౌళిలలోని లర్నర్స్ ల్యాండ్ పాఠశాలల్లో లాంగ్వేజెస్ ఫెయిర్ కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. తెలుగు, హిందీ, ఇంగ్లిషు భాషలపై విద్యార్థులు రకరకాల నమూనాలను ప్రదర్శించి తమ నైపుణ్యాన్ని చాటారు. కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకుడు తాళ్ల మల్లేషం, పాఠశాల ఇన్‌చార్జ్ శ్రవణ్, సమీర, లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### చికిత్స పొందుతున్న కూలీ మృతి

హసన్‌పర్తి: క్రిమిసంహారక మందు తాగి చికిత్స పొందుతున్న ఓ దినసరి కూలీ శనివారం మృతి చెందాడు. ఈమేరకు మృతుడి కుటుంబ సభ్యులు హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ములుగు జిల్లా వెంకటాపురం గ్రామానికి చెందిన అల్లం చిన్న సమ్మయ్య (28)కు ఎనిమిదేళ్ల క్రితం వివాహం అయింది. అయితే, సమ్మయ్య మద్యానికి బానిస కావడంతో అతని భార్య విడాకులు ఇచ్చింది. దీంతో సమ్మయ్య హసన్‌పర్తి మండలం పెంబర్తిలో ఓ వ్యాపారి వద్ద పని కుదుర్చుకున్నాడు. ఈక్రమంలో భార్య విడాకులు ఇవ్వడం, మళ్లీ పెళ్లి కాకపోవడంతో మనోవేదనకు గురైన సమ్మయ్య శుక్రవారం పురుగుల మందు తాగాడు.

### అప్పు తీర్చాలని అడిగినందుకు వృద్ధురాలిపై దాడి

వరంగల్ రూరల్: ఇచ్చిన అప్పు తిరిగి తీర్చాలని అడిగినందుకు వృద్ధురాలిపై యువకులు దాడి చేసిన సంఘటన ఏనుమాముల పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. బాధితురాలు, ఎస్సై రాజన్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం ఎస్‌టీఆర్ కాలనీకి చెందిన వృద్ధురాలు కళావతి వద్ద నుంచి అదే ప్రాంతానికి చెందిన వెంకటేశ్వర్లు అనే యువకుడు అప్పు తీసుకున్నాడు. అప్పు తిరిగి ఇవ్వాలని అడిగినందుకు మరోవ్యక్తితో కలిసి వృద్ధురాలిపై, ఆమె మనుమడు రాహుల్‌పై వెంకటేశ్వర్లు దాడి చేసి కొట్టారు. దీంతో కళావతికి తీవ్ర గాయాలుకాగా, చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

# కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

హన్మకొండ అర్బన్: నియోజకవర్గంలోని సుమారు 200మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ హనుమకొండ కలెక్టరేట్‌లో శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తోందని వివరించారు. కార్యక్రమంలో హనుమకొండ తహసీల్దార్ గనిపాక రాజ్‌కుమార్, మైనార్టీ అధికారి మేన శ్రీను, కార్పొరేటర్ చెన్నం మధు తదితరులు ఉన్నారు.



చెక్కు అందజేస్తున్న వినయ్‌భాస్కర్